

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 29 ఆగష్టు 2024 10 పేజీలు


# పంచాయతీ పోరులో భారీగా ఆశావాహులు




- అధికార పార్టీలో కొత్త చేరికలతో మారనున్న సమీకరణాలు
- అంగ అర్థ బలమే స్థానిక పోరులో కీలకం
- ఇప్పటికే ప్రచారాన్ని ముమ్మరం చేసిన అభ్యర్థులు
- కులాల వారీగా సర్వేలు, సమావేశాలు, తాయిలాలు
- రెబెల్ అభ్యర్థుల తో ప్రధాన పార్టీలకు చుక్కలే
- మేము సైతం అంటున్న యువత

**సూర్య ఎండపల్లి**

రానున్న పంచాయతీ పోరు రసవత్తరంగా సాగనుంది. ప్రభుత్వం ఎన్నికల జాబితా సెప్టెంబర్‌లో ప్రకటించి ఎన్నికలను నిర్వహించాలని నిర్ణయించడంతో ప్రతి గ్రామ పంచాయతీ నుండి ఆశావహుల సంఖ్య భారీగానే పెరగనుంది. తాజా మాజీ సర్పంచ్ ల పదవీ కాలం జనవరిలో ముగిసిన నేపథ్యంలో ఆరు నెలలు గడిచిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎన్నికలు అనివార్యం . ఇక అధికార పార్టీ ఆకర్ష్ పేరుతో బీఆర్ఎస్ నుండి వలసలు పెరగడం తో పాత కొత్త కలయిక తో జాబితా చాంతాడులా మారింది. స్థానిక పోరు పార్టీ గుర్తు పై పోటీ లేకున్నా పంచాయతి పోరు లో ప్రధాన పార్టీ ల మధ్యనే ఉండనుంది.



## పల్లెల్లో మొదలైన ప్రచారం

పంచాయతి పోరుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో ఆశావహులు గ్రామాల్లో చాప కింద నీరులా ప్రచారాన్ని మొదలు పెట్టారు. అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. గ్రామంలో ఏ ఒక్కరికి ఆపద వచ్చినా నేనున్నా అంటూ ఆర్థిక సహాయం చేయడంలో ముందు వరుసలో (మిగతా 2లో)



సహకార రంగానికి

# అనేక రకాలుగా ప్రోత్సాహం అందిస్తాం

- సహకార సంఘంలో రైతుల హితం కోసమే పని చేయాలి

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య వేములవాడ**



సహకార రంగానికి ప్రభుత్వం నుండి అనేక రకాలుగా ప్రోత్సాహం అందిస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అని అన్నారు. వేములవాడ పట్టణంలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవనంతో పాటు 300 ఎంటీఎస్ గోదాంను, పాక్స్ ఆన్లైన్ సర్వీస్ డిజిటల్ సేవా కామన్ సర్వీస్ సెంటర్ ను వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి (మిగతా 2లో)



నాటు తుపాకులు తయారు చేస్తున్న వ్యక్తితో

# సహా ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

- జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్

**సూర్య గంభీరావుపేట** 2లో..




పదవి కాంక్ష కోసం సొంత పార్టీ నాయకులను అణగదొక్కిన

# ఘనత మేయర్ సునీల్ రావుది

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

- డిప్యూటీ మేయర్ పదవికి నేను రాజీనామా చేసేందుకు సిద్ధం
- మీరు మేయర్ పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమా
- మేయర్ సునీల్ రావు వ్యాఖ్యలపై డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప హరి శంకర్ మండి పాటు 2లో..



# సహకార రంగానికి అనేక రకాలుగా ప్రోత్సాహం అందిస్తాం

*(మొదటి పేజీ తరువాయి)*

ప్రారంభించారు. నూతన భవనంలో ది కరీంనగర్ సహకార బ్యాంక్ ఏటిఎంను ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా సహకార బ్యాంక్ నుండి విద్యా లోన్, గృహ లోన్, స్వయం ఉపాధి లోన్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 2005 లో 19 సంవత్సరాల క్రితం విద్యార్థి దశ నుండి రెబన్ రవి ఇద్దరం సహకార రంగంలో నుండి ఒకేసారి అడుగు పెట్టామని, ఈ జిల్లా ప్రజల గౌరవాన్ని కాపాడే విధంగా నా వ్యక్తిగత గౌరవాన్ని పెంపొందించుకుని విధంగా ఈ బ్యాంక్ ప్రారంభించుకున్నావ న్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ చేశామని, ఎవరికైనా రైతు రుణమాఫీ కాకపోతే సహకార వ్యవస్థ ద్వారా ప్రభుత్వంతో సమన్వయం చేసి రుణమాఫీ ఇప్పించాలన్నారు. కరీంనగర్ జిల్లా నుండి 59 వేల మంది రైతులకు 444 కోట్లు రుణమాఫీ అయిందన్నారు. 2005 లో కేంద్రంలో మన్మోహన్ సింగ్ రాష్ట్రంలో వైఎస్ఆర్ లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేశామన్నారు. అప్పటికే చెల్లించిన వారికి 5 వేలు సహకారం అందించామని, ఇప్పుడు దేశంలో ఎక్కడ లేని విధంగా మొదటి దశ లో లక్ష ,రెండో దశ లక్ష 50 వేలు ,మూడో దశలో రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేశామన్నారు. 2018 డిసెంబర్ 12 ముందు లోన్ తీసుకొని బకాయిలు ఉన్నవారు 2023 డిసెంబర్ 9 తరువాత తీసుకున్న వారికి లోన్ మాఫీ కాలేదన్నారు. రేషన్ కార్డు లేని వారికి కూడా ప్రభుత్వం కుటుంబ నిర్ధారణ ప్రారంభించిందని, వారికి కూడా లోన్ మాఫీ అవుతుందన్నారు. 2 లక్షల పైన ఉన్నవారికి మార్గదర్శకాలు వస్తున్నాయని, 2 లక్షల పైన ఉన్నవారికి 2 లక్షల లోపు కచ్చితంగా రుణమాఫీ అవుతుందన్నారు. సహకార సంఘాలకు విదేశీ విద్య లోన్ ఇచ్చే అర్హత లేదు అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సహకార సంఘాల రైతుల పిల్లలు విదేశాల్లో చదువుకొనచడానికి సహకార సంఘం నుండి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నుండికోరుతామన్నారు. వాణిజ్య బ్యాంకుల కంటే సహకార బ్యాంకులు ఇచ్చే గృహ లోన్ ప్రధాన మంత్రి అవస్ యోజన, గతంలో ఇందిరమ్మ అవాస యోజన ఉన్నట్టు బ్యాంకుల నుండి కూడా ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రైతుల నుండి సహకార రంగాల వారికి సానుకూలంగా పరిష్కారం చేస్తామని, అన్ని రాజకీయ పార్టీలకు రాజకీయాలకు తావు లేకుండాసహకార సంఘం లో రైతుల హితం కోసమే మనం పని చేయాలని సూచించారు. సహకార రంగంలో నేను, జిల్లాలో రవీందర్ రావు సహకార రంగంలో కీలకంగా వ్యవహరించామని గుర్తు చేశారు. మా హుస్నాబాద్ లో 45 రైతు వేదికల్లో కేంద్ర రాష్ట్ర పథకాలపై రైతు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, వేములవాడ లాంటి ప్రాంతాల్లో సహకార సంఘాలు 150 కోట్ల వ్యాపారం చేస్తున్నారని, 35 కోట్ల డిపాజిట్స్ ఉన్నాయన్నారు. సహకార రంగానికి అనేక రకాలుగా ప్రోత్సాహం అందిస్తామని, నేను సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ కావాలని ఉండే డీసీఎంఎస్ చేశారన్నారు. వారం రోజుల్లోనే మార్క్ ఫెడ్ చైర్మన్ చేశారని, 2009 లో కరీంనగర్ ఎమ్మెల్యే కావాలని అనుకున్న వైఎస్ఆర్ ఎంపి గా పోటీ చేయాలని అన్నారన్నారు. కరీంనగర్ ఎంపిగా గెలిచానని, తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించి తెలంగాణ సాధనలో మీ బిడ్డగా నా పాత్ర నిర్వహించానని గుర్తు చేశారు. గంభీరావు పేట నుండి ఎల్లంతుర్తి వరకు పాదయాత్ర చేశానని, ఎంపి అయి కేంద్రంలో అధికారంలోకి వస్తే కేంద్ర మంత్రి కావాలని అనుకున్నానన్నారు. ఆరోగ్య శ్రీ కార్డులు వస్తున్నాయని, అర్హత ఉండి ఎవరికైనా రైతు రుణమాఫీ కాకపోతే వ్యవసాయ అధికారులను కలిసి సమాచారం ఇవ్వాలన్నారు .తిరుపతిలో నిత్యాన్నదాన పథకం ఉంటుందో వేములవాడలో కూడా రాబోయే కార్తీక మాసంలో నిత్యాన్నదాన కార్యక్రమం చేపట్టాలని భావిస్తున్నామని, మాకు ఆ శక్తిని ఇవ్వాలని కోరుకుం టున్నానన్నారు. దానికి సహకార బ్యాంక్ ,రైతులు ,స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. ఆ శివుడి ఆజ్ఞ మేరకు మీ అందరినీ ప్రార్థిస్తున్నానని తెలిపారు.

## పంచాయతీ పోరులో భారీగా ఆశావాహులు

*(మొదటి పేజీ తరువాయి)*

నిలుస్తున్నారు. ఉదయం నుంచే అవ్వా బాగున్నావా అక్కా బాగున్నావా అంటూ పలకరింపుతో ప్రచారం చేస్తున్నారు. స్వతంత్రం గా పోటీ చేసే వారు ప్రధాన పార్టీల అధిష్టానం ఆశీస్సులు ఉన్నవారు ప్రచారం లో ముందుండగా రిజర్వేషన్ సమీకరణాల కోసం కొందరు వేచి చూసే ధోరణి లో ఉన్నారు.

### పార్టీలో చేరికలతో అసమ్మతి

అధికార కాంగ్రెస్ పార్టీ లో చేరికలతో పంచాయతీ పోరుకు పాత కొత్త ల కలయిక పార్టీలను ఇరకాటం లోపెట్టాయి. అధిష్టానం ఆశీస్సులు మాకంటే మాకేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు. పదేళ్ల అధికారం లేకున్నా పార్టీకి విధేయంగా ఉన్నామని మాకే అవకాశము ఇవ్వాలని కొందరు అభ్యర్థులు కోరితే, టికెట్ హామీ పై వచ్చినట్లు కొత్త వారు చెప్పటంతో అధిష్టానం నిర్ణయం ఎవరికి అనుకూలంగా ఉంటుందో నని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన ప్రధాన ప్రతిపక్ష పార్టీ నేత పంచాయతీ పోరులో అభ్యర్థుల మధ్య పోటీ విషయంలో భేదాభిప్రాయలు రావడం తో పార్టీ కి రాజీనామా చేయడం పోటీ తీవ్రత ను తెలుపుతుంది.

### కులాల వారీగా సర్వేలు సమావేశాలు

పోటీలో ఉండే అభ్యర్థులు తమ గెలుపోటములు నిర్ణయించే ప్రధాన సర్వేలైన కుల గణన సర్వే నిర్వహించి, తమకు అనుకూలంగా మార్చుకోవడానికి ఆయా సంఘాలతో సమావేశమవుతున్నారు. కుల సంఘాల వారీగా తాయిలాల ను ఇస్తూ మచ్చిక చేసుకుంటున్నారు. ఏదీ ఏమైనా స్థానిక పోరు గ్రామాలలో ఎన్నికల వేడి పెంచింది ఆశావాహులు ఓటర్లను ఇప్పటి నుంచే ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. తుది పోరులో ప్రజల అశీస్సులు ఎవరికి ఉంటాయో వేచి చూడాల్సిందే..

# పదవి కాంక్ష కోసం సొంత పార్టీ నాయకులను
# అణగదొక్కిన ఘనత మేయర్ సునీల్ రావుది

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పదవి కాంక్ష కోసం సొంత పార్టీ నాయకులను అణగదొక్కిన ఘనత మేయర్ సునీల్ రావుది..అలాంటి మేయర్ పదవీకాంక్షపై మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందనీ డిప్యూటీ మేయర్ దంపతులు చల్ల స్వరూప హరి శంకర్ అన్నారు. బుధవారం కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ డిప్యూటీ మేయర్ పదవికి నేను రాజీనామా చేసేందుకు సిద్ధం..మీరు మేయర్ పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమా అని సవాల్ విసిరారు. పదవీ లేకపోతే నువ్వు బతకగలవా సునీల్ రావు అని ప్రశ్నించారు. మహిళనైన నన్ను కించపరిచేలా మాట్లాడిన సునీల్ రావు బహిరంగ క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. సునీల్ రావు రాజకీయ కాంక్ష ఎవరిదో కరీంనగర్ ప్రజలకు తెలిసిపోయింది...నెల రోజుల పర్యటనను 14 రోజులకు కుదించుకున్నప్పుడే నీకున్న పదవీ కాంక్ష అర్థమవుతుంది. సునీల్ రావు అంటేనే స్వార్థానికి నిలువెత్తు నిదర్శనం... రాజకీయ కాంక్ష తోనాయకులను, పార్టీలను మార్చే గుణం సునీల్ రావుది అని అన్నారు. మాకు పదవీ కాంక్ష లేదు. డిప్యూటీ మేయర్ గా మా హక్కును మాత్రమే అడిగాం. దానిని కూడా చులకన చేసిమాట్లాడుతున్నావ్. ఇప్పుడే ఈ క్షణమే మా డిప్యూటీ మేయర్ పదవికి రాజీనామా చేసేందుకు నేను సిద్ధం... నువ్వు నీ మేయర్ పదవీ కి రాజీనామా కు సిద్ధమా... మీ తప్పులను, మిమ్మల్ని ప్రశ్నించిన వారిపై ఎదురు దాడి చేయడమే మీ నైజమా అని అన్నారు. మొన్నటి వరకు వినోద్ కుమార్ పేరు చెప్పిన నువ్వు... ఇప్పుడు రాజకీయ స్వార్థం కోసం బండి సంజయ్ పేరు ఎత్తుకున్నావు...మేయర్ గా ఉన్నత స్థానంలో ఉండి... బిసి మహిళనైన నన్ను కించపరిచేలా మాట్లాడుతున్నారు. ఒక మహిళనైననన్ను ◌ించపరచడమం టే... నగరపాలక సంస్థలో 36 మంది మహిళా గౌరవ పాలక వర్గ సభ్యులు/ రాజకీయాల్లో ఉన్న మహిళలు అందరిని, మహిళ లోకాన్ని కించపరి చినట్లే అని అన్నారు. నిన్న కూడా మీరు విడుదల చేసిన వీడియోలో నన్ను అవమానించే విధంగా మాట్లాడడం పై మహిళ కమిషన్ న ఆశ్రయిస్తా... ఇప్పుడు అమెరికా లో ఉండి మీరు పంపిన వీడియోను ప్రజలు గమనిస్తున్నారు. మున్సిపల్ చట్టంలో కల్పించిన హక్కులను మీరు కాలరాస్తే దానిని అమలు పరచాలని కలెక్టర్ ని కోరడమే మేము చేసినా తప్పా..ఎందుకు మీరు అభద్రతకు గురవుతున్నారు అని అన్నారు. నిన్న జరిగిన ప్రెస్ మీట్లో మేయర్ ను కించపరిచేలా మాట్లాడలేదు. మాకు ఇన్చార్జ్ ఇవ్వలేదని అడిగాం తప్ప... గౌరవాన్ని తగ్గించలేదు. బీసీ రిజర్వేషన్ పైనే గెలిచి, బీసీ మహిళా కార్పొరేట్ ను కాబట్టి నన్ను డిప్యూటీ మేయర్ చేశారు. మేయర్ నన్నే అహంకారంతో... మహిళనైన నన్ను కించపరిచే విధంగా మాట్లాడడం పట్ల తోటి మహిళాకార్పోరేటర్లు... ప్రజా ప్రతినిధులు స్పందించాలి... నాకు అండగా ఉండాలి అని అన్నారు. నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ మాట్లాడుతూ కరీంనగర్ ను అభివృద్ధి చేసిన ఘనత నీది కాదు మాజీమంత్రి ప్రస్తుత శాసనసభ్యులు గంగుల కమలాకర్ ది. గంగుల నగరాన్ని అభివృద్ధి చేస్తే నువ్వు నీ కుటుంబాన్ని అభివృద్ధి చేసుకున్నవు అని అన్నారు మేము తప్పుగా మాట్లాడమని అనిపిస్తే... నువ్వు హుందాగా మాతో మాట్లాడాల్సి ఉండే. మేము ఆది నుంచి ఒక పార్టీనినమ్ముకున్నాం... నీ రాజకీయ స్వార్థం కోసం పార్టీలను మార్చిన ఘనత నీది. ఎమ్మెల్యే గంగుల పై పోటీ చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ కోసం ట్రై చేసింది నిజం కాదా...దీనిపై తడి బట్టలతో ప్రమాణం చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. ఇకనైనా నీ తప్పు తెలుసుకుని విమర్శించడం మానుకో సునీల్ రావు. ఈ రోజు నుండి మా పై ఎలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు. ఎంత దూరం ఐనా పోరాటానికి మేము సిద్ధం అని అన్నారు.

## నాటు తుపాకులు తయారు చేస్తున్న వ్యక్తితో సహా ముగ్గురు వ్యక్తులు అరెస్ట్.

-గంభీరావుపేట పోలీస్ స్టేషన్ లో గతంలో కేసు నమోదు.

**సూర్య గంభీరావుపేట**



జిల్లా పోలీస్ కార్యాలయంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నిందితుల వివరాలు. రాయలింగు శంకర్ 50 రాయలింగం చంద్రమౌళి 40 శతవేణి హరీష్ 27 లోకిడి గంగయ్య 45 ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన రాయలింగు శంకర్ అనే వ్యక్తి నాటు తుపాకులు తయారు చేసి వాటిని అదే గ్రామానికి చెందిన అడవి జంతువులను వేటాడే వారికి అమ్ముతున్నాడన్న నమ్మదగిన సమాచారం రాగా గంభీరావుపేట ఎస్.ఐ బుధవారం తన సిబ్బందిని తీసుకొని గజసింగవరం గ్రామంలోని రాయలింగు శంకర్ ఇంటికి వెళ్ళగా అక్కడ రాయలింగు శంకర్ వివిధ పనిముట్ల ఉపయోగించి నాటు తుపాకులు తయారు చేస్తుండగా పట్టుకొని, అతని వద్ద రెండు తుపాకి బ్యారెల్, తుపాకుల తయారు చేయడానికి వాడే రంపము, సుత్తి, కత్తి, ఆకు రాయి, డ్రిల్లింగ్ మిషన్ ,దూడ మిషన్, ఎయిర్ బుల్లోజర్ స్వాధీనం చేసుకొని నిందుతున్నీ పై కేసు నమోదు చేసి ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కేసు తదుపరి దర్యాప్తు ప్రారంభించగా దర్యాప్తులో భాగంగా గజసింగవారం గ్రామానికి చెందిన రాయలింగు శంకర్ వద్ద నాటు తుపాకులు కొనుగోలు చేసి జంతువుల వేటకు ఉపయోగిస్తున్న రాయలింగు చంద్రమౌళి, శాతవేణిహరీష్ లోగిడి గంగయ్య లను అదుపులోకి తీసుకొని వారి వద్ద రెండు తుపాకులు నాలుగు ట్రిగర్ భాగాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని పై నలుగురు నిందితులను ఈ రోజు రిమాండ్ కి తరలించడం జరిగిందని తెలిపారు. చాకచక్యంగా నిందితులను అరెస్ట్ చేసిన ఎల్లారెడ్డిపేట్ సి.ఐ శ్రీనివాస్,గంభీరావుపేట ఎస్.ఐ రామ్మోహన్,సిబ్బంది ని అభినందించిన జిల్లా ఎస్పీ. ఈ సమావేశంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్, ఎస్ .ఐ లు రామ్మోహన్,రమాకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో గన్నేరువరాన్ని జిల్లాలో ప్రథమ స్థానములో నిలపాలి

**- మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి**

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండలం లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024 కార్యశాల వర్క్ షాప్ మండల అధ్యక్షులు నగునూరి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పార్టీ చేపట్టబోవు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి బూతు నుండి ప్రతి కార్యకర్త ప్రత్యేక శ్రద్ధ చూపి తమ తమ బూతులలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసి గన్నేరువరం మండలాన్ని సభ్యత్వ నమోదులోజిల్లాలో మొదటి స్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా సంస్థాగతంగా పటిష్టపడుతూ బలం పుంజుకొని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలో కాషాయ జెండా ఎగరవేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి పర్శరామ్ గౌడ్ వీరగోని వెంకటేష్, మునిగంటి సత్తయ్య, బండి తిరుపతి,బుర్ర



శ్రీనివాస్, పుల్లెల రాములు, బామండ్ల రాజు, గుడెల్లి మల్లేశం సోషల్ మీడియా కన్వీనర్,అటికం రాంచంద్రం,గంగాధర తిరుపతి, వేణు, మణిగంటి స్వామి,సాకేత్,రామిడి కృష్ణమూర్తి, రాజు , చొక్కల లచ్చయ్య, శ్రీనివాస్ రెడ్డి జైపాల్ రెడ్డి, రాజిరెడ్డి, దేవరాజ్, హరీష్, సంజీవ్, లచ్చన్న, తిరుమల్, ప్రశాంత్, సంతోష్, వెంకటేశం, పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యార్థుల పురావస్తు ప్రదర్శనశాల సందర్శన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అల్ఫోర్స్ ఇ-టెక్నో బాలికల పాఠశాలలోని 6, 7 తరగతులు చదువుతున్న విద్యార్థులు పురావస్తు పరిశోధన , ప్రదర్శన శాలల కార్యాలయం, కరీంనగర్ను సందర్శించి తెలుగు లిపి పరిణామ పట్టికను, బృహత్ శిలా యుగం నాటి అవశేషాలు, ప్రాచీన చారిత్రక యుగం నాటి మట్టి పాత్రలు, గాజు ముక్కలు, టెర్రకోట బొమ్మలు, మొఘలుల కాలం నాటి శాలువాలు, అసఫ్ జాహీలు, కుతుబ్ షాహీల కాలం నాటి కత్తులు, బాణాలు, బాకులు, కటారులు, గొడ్డల్లు పలు రకాల ఆయుధాలను గమనించి ఆశ్చర్యానికి గురయ్యి, ఆనందంతో అనుభూతి పొందారు. ఈ విధంగా పురావస్తు స్థలాలను సందర్శించటం వల్ల విద్యార్థులకు ప్రత్యేకమైన, ప్రత్యక్ష నేర్పు అనుభవం లభిస్తుంది. చరిత్ర మరియు సంస్కృతి గురించి అవగాహన లభిస్తుంది. క్షేత్ర పర్యటనల వల్ల విద్యార్థుల్లో చరిత్రపై, సంరక్షణ పై అవగాహన పెరిగి, జ్ఞానం మెరుగుపడుతుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
గురువారం 29 ఆగష్టు 2024 4

### ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభించిన

# ప్రభుత్వ విప్ అడ్లూరీ లక్ష్మణ్ కుమార్

సూర్య ఎండపల్లి

నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (న్యాక్) తెలంగాణ భవన కార్మిక సంక్షేమ మండలి సౌజన్యంతో ఎండ పల్లి మండలం గుల్లకోట గ్రామంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని బుధవారం రోజున ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారి సతీమణి కాంత కుమారి తో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర భవన కార్మిక సంక్షేమ మండలి ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రతి ఒక్క మహిళా వినియోగించుకొని నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలి, ఈ కుట్టుమిషన్ శిక్షణకు సంబంధించి మహిళా సోదరీమణులు నన్ను సంప్రదించగా శిక్షణ గదికి అద్దె చెల్లించే విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పిన వెంటనే, గదికి సంబంధించిన అద్దె నేనే స్వయంగా చెల్లించి



శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని, శిక్షణ అనంతరం వారికి నైపుణ్య దృవీకరణ పత్రాలతో పాటు కుట్టు మిషన్లు కూడా ఇవ్వడం జరుగుతుందని, ప్రస్తుతం 28 మంది మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మరో విడతలో మరికొంత మందికి శిక్షణ ఇస్తామని, శిక్షణ విషయంలో ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఈ సంధర్బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాక్ సహాయ సంచాలకులు గోలి రమేష్, శిక్షకు రాలు సీ హెచ్ మమత పీసీసీ కార్య వర్గ సభ్యులు మండల అధ్యక్షులు షైలెందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు బి స గోని సత్యం గౌడ్ ,మండల ప్రధాన కార్యదర్శి బూసారపు భూమయ్య, మండల యూత్ అధ్యక్షులు పూదరి రమేష్, మండల యూత్ ఉపాధ్యక్షులు పొన్నం లక్ష్మణ్ , మండల నాయకులు గొల్లపెల్లి మల్లేష్ , సీనియర్ నాయకులు ధ్యావ మహిపాల్ రెడ్డి, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి శంకరయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గోనె సంతోష్ ,జక్కుల స్వామి గ్రామ యూత్ అధ్యక్షులు గోనె సురేష్ ,ఉపాధ్యక్షులు గొల్లపెల్లి వంశి , గౌడ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి సత్యం, గౌడ సంఘం ఉపాధ్యక్షులు బిసగొని అంజయ్య,పార్టీ శ్రేణులు, చుంచు లింగయ్య జంగిలి లక్ష్మణ్గో న్ తిరుపతి ,వనం భీమరాజు, వనం లక్ష్మణ్ ,పొన్నం సాయి, మిట్ట నరేష్ ,బిసగోని రాజు ,గొల్లపల్లి తరుణ్, అమర గొండ అజయ్ , గర్వంద అంజి,అమర గొండ సమంత్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఘనంగా ఉట్ల పండుగ

సూర్య ధర్మపురి:



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఉట్ల పండగ కార్యక్రమాన్ని బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉట్లపండగ సందర్భంగా శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకవెల్లి శ్రీ స్వామివారి విశ్రాంత మండపంలో (ఇసుక స్థభం వద్ద) ఆశీనులను చేసి హారతి, మంత్రపుష్పం, ఉట్టి కొట్టుట తదితర కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కా?ర్యక్రమములో దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ముఖ్య అర్చకులు నంభి శ్రీనివాసాచార్యులు, రమణయ్య, డీసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఉత్సవ కమిటీ సభ్యులు జక్కు రవీందర్, సూపరింటెండెంట్ కిరణ్, అభిషేకం పురోహితులు బొజ్జ సంపత్ కుమార్ , సంతోష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## ప్రజలు కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలి

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

సూర్య జిగిత్యాల



ప్రజలు కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పెగడపెల్లి మండలం బతికపెల్లి గ్రామానికి చెందిన మడిగేల నరేష్ కుమారుడు నిత్యన్స్ ఇంటి బయట ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు కుక్క దాడిలో తీవ్రంగా గాయపడి జగిత్యాల మాత శిశు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ బుధవారం నిత్యన్స్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు..అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బతికపెల్లి గ్రామానికి చెందిన చిన్నారిపై కుక్క దాడి చాలా బాధాకమైన సంఘటన అని, కుక్కల వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ప్రమాదవశాత్తు కుక్కల దాడిలో గాయపడిన వైద్య పరంగా అన్ని మందులు అందుబాటులో ఉంచడం జరిగిందని,ప్రజలు కూడా కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఈ సంధర్బంగా తెలిపారు.




## సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి

సూర్య జిగిత్యాల

సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి అన్నారు. జగిత్యాల ఐడిఓసి కార్యాలయంలో బుధవారం వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఒకరోజు డ్రైడేగా పాటించి దోమల లార్వాను సైకిల్ బ్రేక్ చేస్తే దోమలు అభివృద్ధి చెందకుండా ఉంటాయని సూచించారు. అందుకోసమని ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించి నిల్వ ఉన్న కంటైనర్లు డివాటరింగ్ చేయవలసిందిగా ఆదేశించారు. అదేవిధంగా డ్రైనేజీలలో డీజిల్టేషన్ చేయించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి తాగు నీటి క్లోరినేషన్ చేయించాలని ఆదేశించారు. జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ సమీయుద్దిన్ మాట్లాడుతూ రాష్ట్రంలో మన జిల్లా ఫీవర్ కేసులలో ఏడవ స్థానంలో ఉందని ఇప్పటివరకు జిల్లా లో 206 పాజిటివ్ కేసులుగా నమోదు అయ్యాయన్నారు. సెప్టెంబర్ మాసం వరకు కేసులను తగ్గించడానికి సిబ్బంది అందరూ కృషి చేయాలని సూచించారు. దోమల అభివృద్ధిని నిరోధించడం, దోమల నివారణకు దోమతెరలు వాడాలని మస్కిటో కాయిల్స్, రిపెలెంట్స్ తో దోమలను నిరోధించి ఫీవర్ కేసులను తగ్గించడానికి కృషి చేయవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఎం శ్రీనివాస్, డాక్టర్ ఎ శ్రీనివాస్, డాక్టర్ జైపాల్ రెడ్డి, డాక్టర్ అర్చన, సిహెచ్ వోలు హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు హెల్త్ సూపర్వైజర్లు పాల్గొన్నారు

## దేవాదాయ శాఖ పరిధిలోకి రామ మందిర అనుబంధ దేవాలయాలు

సూర్య జిగిత్యాల

జగిత్యాల పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ రామ్ మందిరంకు చెందిన సర్వేనెంబర్ 476 విద్యానగర్ లో 2010, 2018 లో సుమారు రూ 1.50 కోట్ల భక్తుల విరాళాలతో నిర్మించిన అనుబంధ దేవాలయములు శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయములను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కమీషనర్ సుప్రియ ఆధ్వర్యంలో బుధవారం దేవాదాయ ధర్మదాయ శాఖ పరిపాలన పరిధిలోనికి తీసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల డివిజన్ పరిశీలకులు ఎం రాజమౌళి, కరీంనగర్ డివిజన్ పరిశీలకులు పి సత్యనారాయణ, కార్యనిర్వహణాధికారి కాంతారెడ్డి, యం విక్రమ్, సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కరీంనగర్ జిల్లా కార్యాలయ సిబ్బంది ప్రవీణ్, కృష్ణ తేజ, దేవాలయ అర్చకులు రంజిత్ పాల్గొన్నారు.

## భార్య 4 నెలల గర్భిణీ...భర్త ఆత్మహత్య

సూర్య బీర్పూర్



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయిలో దారుణం జరిగింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య 4 నెలల గర్భంతో ఉండగా భర్త తన కుటుంబ సభ్యులతో కలహాల నేపథ్యంలో ఆత్మహత్యా యత్నం చేసి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. గ్రామస్థుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బోగే రాజ్ కుమార్ (26) గొల్లపల్లి మండలం గుల్లకోట కు చెందిన రాజశ్రీ ని ఇటీవలే ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. భార్య 4 నెలల గర్భిణీ కాగా కొంతకాలంగా తన కుటుంబ సభ్యులతో గొడవ కారణంగా గత మూడు రోజుల క్రితం పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ప్రేమ వివాహం చేసుకున్న కొద్ది నెలలకే ఆత్మహత్య చేసుకుని భర్త మృతి చెందగా గర్భిణీ అయిన భార్య కన్నీరు మున్నీరుగా విలపిస్తుండగా గ్రామస్థులు కంట తడి పెట్టుకున్నారు

## సిఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదల పాలిట వరం

- ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

సూర్య జిగిత్యాల టౌన్



సిఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదల పాలిట వరమని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజురైన 6లక్షల రూపాయల విలువ గల చెక్కులను బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు పంబాల రామ్ కుమార్ , బొడ్ల జగదీష్,గుర్రం రాము, నాయకులు అడువాల లక్ష్మణ్,ఆరుమల్ల పవన్,శరత్ రావు,అబ్దుల్ అజీజ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో జగిత్యాల డీఎస్పీ పూజలు

సూర్య జిగిత్యాల



జగిత్యాల పట్టణంలోని శ్రీ లోక మాత పోచమ్మ తల్లి దేవాలయంలో బుధవారం జగిత్యాల డీఎస్పీ దుర్శెట్టి రఘు చందర్ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు జరిపి అనంతరం ఆలయం 62వ వార్షికోత్సవం ప్రచార రథంను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గాజుల రాజేందర్, నాగమల్ల మనోహర్, గాజోజి రాజగోపాల్ చారి, రాఘవ చారి, అయిలా చంద్ర ప్రకాశ్, తుమ్మనపెల్లి సుగుణాకర్, కొయ్యడ సత్యనారాయణ, వడ్లురి హరికృష్ణ , సత్యజిత్ , ప్రవీణ్,అరుణ్, ఆలయ పూజారి అంగడి మఠం చరణ్ పాల్గొన్నారు.

## పెన్షనర్లకు సమాచారం

సూర్య జిగిత్యాల



పదవీవిరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగ పెన్షనర్లకు ఆగస్టు 2024 మాసపు ప్రభుత్వం చెల్లించే పెన్షన్ వివరాలను తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 2024 మాస పెన్షన్లు సెప్టెంబర్ 2 నాడు జమ అవుతాయని,జమ అయిన పెన్షన్ లో దిగువ విషయాలు కలసి వుంటాయని పేర్కొన్నారు. (1) పి ఆర్ సి బకాయిల ముప్పై రెండవ కిస్తు (32/36) కలిపి వస్తుంది. (2) ఇంటీరియం రిలీఫ్ 5 శాతం అక్టోబర్ 2023 నుండి నగదు గా జమ అవుతుంది. (3) డి ఆర్ బకాయిల పద్నాలుగవ కిస్తు (14/17) ఈ పెన్షన్ లో కలిపి వస్తుంది. (4) మెడికల్ అలవెన్స్ ?600/ జమ అవుతుంది. (5) వార్షిక పెన్షన్ ?7,50,000/ ఆ పైన పొందే పెన్షనర్లకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆదాయపు పన్నును మార్చి 2024 నుండి ప్రతి నెలా 12 నెలల వరకు (ఫిబ్రవరి 2025 వరకు) న్యూ ట్యాక్స్ రెజిమ్ (కొత్త పద్ధతి) లో మినహాయిస్తున్నారని,. ఆ మేరకు పెన్షన్ తగ్గే అవకాశం ఉంటుందన్నారు. పి ఆర్ సి బకాయిలు ఇంకో నాలుగు నెలలలో,డి ఆర్ బకాయిలు ఇంకో మూడు నెలలలో పూర్తి అవుతాయని, ఆ తదుపరి ఆ మేరకు పెన్షన్ తగ్గుతుందని తెలిపారు.

# సమాజాన్ని సుభిక్షంగా ఉంచుదాం

## -ఆరోగ్యంగా ఉంటేనే సమర్ధవంతంగా విధులు
## -పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని**



మానవాళి వివేకంతో కలుషితమైన పదార్థాలను తినకూడదని, వాతావరణ కాలుష్యాన్ని పెంచకుండా అప్రమత్తంగా ఉండాలని అప్పుడే సమాజం సుభిక్షంగా ఉంటుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఇక్కడి రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో లయన్స్ క్లబ్ వారు నిర్వహించిన మెడికల్ క్యాంప్ ను సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధినిర్వహణలో నిత్యం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సేవలు అందించే పోలీసులు అనేక రకాలైన ఆరోగ్య సమస్యలతో బాధపడడం జరుగుతుందని, కొన్ని సమయాల్లో ఆరోగ్యానికి సంబంధించిన అంశాలను పట్టించుకోకపోవడం ద్వారా అనారోగ్య సమస్య తీవ్రత ఎక్కువ అవుతుందని అన్నారు. ట్రాఫిక్ విధులు నిర్వహించే పోలీసులు దుమ్ము, దూళి, వాహనాల కాలుష్యం ద్వారా వివిధ రకాల జబ్బులకు గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు. పోలీసులకు ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండడం ఎంతో ముఖ్యమని, అధికారులు, సిబ్బంది ఆరోగ్యం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా వైద్యుల సలహాలు పాటిస్తూ ఆహార పదార్థాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. 40 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ప్రతి మూడు నెలలకు ఒకసారైనా శరీరానికి సంబంధించిన పూర్తి టెస్టులు చేయించుకొని, డాక్టర్ చెప్పే సూచనలను తూచ తప్పకుండా పాటించాలని చెప్పారు. ఆరోగ్యంగా ఉంటేనే సమర్థవంతంగా విధులు నిర్వహించడం జరుగుతుందని, ఆరోగ్యమే మహాభాగ్యం అనే విషయాన్ని కూడా ఎవరు మర్చిపోవద్దని సూచించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందికి కంటి పరీక్షలు, డెంటల్, ఆర్థోపెడిక్, బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలను నిర్వహించి అనుభవజ్ఞులైన వైద్యులు వారిని పరీక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘువేంద్ర, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏఆర్ ఏసీపీ లు ప్రతాప్, సురేంద్ర, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్, ఆర్ఐ లు దామోదర్, మధు, శ్రీనివాస్, సంపత్, వామన మూర్తి, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లికార్జున్, జోన్ చైర్మన్ కజాంపురం రాజేందర్. సెక్రటరీ ఎల్లప్ప, ట్రెజరర్ గోవర్ధన్ రెడ్డి, వైద్య నిపుణులు కె.లక్ష్మి ప్రసాద్, కె.గోపి కృష్ణ, శ్రీకాంత్, నాగి రెడ్డి, దుర్గ ప్రసాద్, మల్లికార్జున్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం తోపాటు ట్రాఫిక్ పోలీసులు, ఏఆర్ పోలీసులు, హెూంగార్డు లు పాల్గొన్నారు.

## కొద్దిగా ఆలస్యం జరిగిన నిజం, న్యాయమే గెలిచింది

**- మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్**
**- ఎమ్మెల్సీ కవిత విడుదలపై టిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఎమ్మెల్సీ కవిత బెయిల్ పై విడుదల కావడం కొద్దిగా ఆలస్యం జరిగిన న్యాయమే గెలిచిందని కాల్వ శ్రీరాం పూర్ మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్ అన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ కవిత మంగళవారం తీహార్ జైలు నుంచి బెయిల్ పై విడుదల కావడం పట్ల బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకుని, ఈ సంద ర్భంగా సీట్లు పంపిణీ చేసుకున్నారు బాణాసంచా కాల్చారు. ఈ సందర్భం గా ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ కేసీఆర్ ను ఎదరుకోలేకనే వారి కుటుంబ సభ్యుల మీద ఈ అక్రమ కేసులు పెట్టారని, కోర్ట్ ల మీద అవగాహన లేని బండి సంజయ్ లాంటి వ్యక్తి అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్ తీర్పును అవమానించడం సిగ్గుచేటు అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సర్వోన్నత న్యాయస్థానం బెయిలు మంజూరు హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నినాదపురం దేవయ్య, ఓడ్నాల శ్రీనివాస్, మాదాసి చందు, ఎండి ఖాదర్,సువర్ణ బిట్టు, తాత సాయికిరణ్ యాదవ్, చిలుముల రమేష్ ,శీను, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 3నుండి మండల స్థాయి క్రీడా పోటీలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మండల స్థాయిలో సెప్టెంబర్ 3 నుండి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి మండల విద్యాధికారి టి. సురేందర్ కుమార్ తెలియజేశారు. 14సం. నుండి 17సం. లోపు బాల బాలికలకు వేరు వేరుగా కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి లోని ఇండియన్ మిషన్ హైస్కూల్ ఆవరణలో సెప్టెంబర్ 3వ తేది నుండి 6వ తేది వరకు జరుగు ఈ పోటీలలో పెద్దపల్లి మండలం లోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచే క్రీడాకారులను ఎంపిక చేసి జిల్లా స్థాయిలో జరుగు పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి మండల ఫిజికల్ డైరెక్టర్లు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రుణమాఫీ
## కుటుంబ నిర్ధారణకు రైతు భరోసా యాప్

**-మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



పాలకుర్తి మండలం రాణాపూర్, కన్నాల గ్రామంలో వివిధ కారణాల వల్ల మాఫీకి అర్హత పొందలేక పోయిన రైతుల వివరాల నమోదుకు బుధవారం మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ పర్యటించారు. రైతు భరోసా పంట రుణమాఫీ యాప్‌ను రాష్ట్ర వ్యవసాయశాఖ రూపొందించిందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రుణమాఫీ కాలేదని ఫిర్యాదు చేసిన రైతుల ఇళ్ల వద్దకు వెళ్లనున్నారు. ముందుగా వారి రుణఖాతాలు, ఆధార్‌కార్డులను తనిఖీ చేయనున్నారు. అనంతరం కుటుంబ సభ్యుల వివరాలు తీసుకొని యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. రుణాలున్న భార్యాభర్తలే గాక, 18 ఏళ్లు పైబడిన వారి కుటుంబ సభ్యుల ఫోటోలు తీసుకుంటారు. ఆ తర్వాత కుటుంబ యజమానితో సెల్ఫీ తీసి అప్లోడ్ చేస్తారు. రుణమాఫీ కానీ తొలుత వారి ఇంటికి వ్యవసాయ శాఖ సిబ్బంది వెళతారు. అక్కడ వారి రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, ఇతర డాక్యుమెంట్స్ పరిశీలిస్తారు. కుటుంబ సభ్యుల వివరాలు, ఫోటోలు కూడా తీసుకుంటారు. రుణమాఫీకి సంబంధించిన వివరాలు, ఫోన్ నెంబర్ ధృవీకరణ పత్రం రూపొందిస్తారు. కుటుంబ యజమాని సంతకం తీసుకుంటారు, అర్హులైన వారిని గుర్తించి రైతులకు రుణమాఫీ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.

## కాలనీలో కోతులు హడలెత్తిస్తున్నాయి

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**



కుక్కలను మించి కోతుల భయమే గ్రామస్తులను వెంటాడుతోంది. కాలనీ లో కోతుల బెడద తీవ్రంగా ఉన్నది. మహిళలు చిన్నారులు భయపడుతు న్నారు. ఇంటి తలుపులు వేయడం మరిచారో ఇక అంతే సంగతులు కోతులు ఇళ్లలోకి చేరి వంట సామాగ్రి దుస్తులు ఆహార పదార్థాలు చిందర వందర చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రోడ్డుపై వెళ్లాలంటే జంకుతున్నారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి భయపడుతున్నారు.

### జోనల్ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన
## మంథని మున్సిపల్ చైర్ పర్సన్

**సూర్య మంథని**




మంథని గవర్నమెంట్ హై స్కూల్‌లో ఎం ఈ ఓ దాసరి లక్ష్మీ అధ్యక్షతన ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ కొమురోజు శ్రీనివాస్, జోనల్ సెక్రటరీ మాధురి ఆధ్వర్యంలో ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలను మంథని మున్సిపల్ చైర్పర్సన్ రమాదేవి ప్రారంభించి, ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో నాలుగు మండలాలు మంథని, ముత్తారం రామగిరి కమాన్పూర్ నుండి జెడ్పి, ఎంపీ, కేజీబీవీ, మైనారిటీ, గురుకుల మరియు ప్రైవేట్ పాఠశాల తరుపున 20 టీములు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి పోటీలు ప్రారంభించి కాసేపు పిల్లలతో కలిసి కబడ్డీ ఆడి వారిని ఉత్సాహపరిచారు. అనంతరం మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబరిచి రాణించాలని ఆమె కోరారు. క్రీడల వల్ల శరీరానికి కావలసిన వ్యాయామం, ఆరోగ్యం, దృఢంగా ఏర్పడుతాయని వివరించారు. గౌరవ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు క్రీడల పట్ల ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తారని, ఎలాంటి వసతులు కావాలన్నా తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చొప్పకట్ల హనుమంతు, గవర్నమెంట్ హై స్కూల్ హెచ్ఎం సురేష్ కుమార్ మరియు వివిధ మండలాల ఉపాధ్యాయులు పిడీలు, పి ఈ టి లు పాల్గొన్నారు.

## ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి

**సూర్య ఓదెల**



ఓదెల మండల కేంద్రంలో బుధవారం రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు కోడం స్వామి మాట్లాడుతూ ఈ దేశానికి రైతే వెన్నముక అని రైతు లేనిదే రాజ్యం లేదు అని అన్నారు. రైతుల పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతు సమస్యలను పట్టించుకోవడం లో పూర్తిగా విఫలమైందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతు రుణమాఫీ రెండు లక్షల అని, రైతు భరోసా అని ఇలాంటి హామీలు ఇచ్చింది కానీ అధికా రంలోకి వచ్చాక సవాలక్ష కొర్రీల తో రుణమాఫీని అటకెక్కించింది అని ఆయన అన్నారు. ఇప్పటికీ ఆంక్షలతో రైతులు ఆందోళనతో ఉన్నారని ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, శంకర్ గౌడ్ ,మాజీ మండల కార్యదర్శి సమ్మెట నాగేందర్, కార్యదర్శి బొంకూరు మల్లయ్య, ఎ ఐ టి యు సి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

### ప్రగతిశీల మహిళా సంఘం
## రాష్ట్ర 7వ మహాసభలను విజయవంతం చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే సెప్టెంబర్-01, 02 వ తేదీలలో నిర్వహించే ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర 7వ మహాసభలను విజయవంతం చేయాలనీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రజిత అన్నారు. సెంటినరీ కాలనీలోని ఐఎఫ్టీయూ యూనియన్ కార్యాలయంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర 7వ మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఎస్.రజిత మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, హత్యాకాండలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, వీటిని అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. ముఖ్యంగా పసిపాపల పైన, ఆదివాసీ, దళిత, గిరిజన,బలహీన వర్గాల మహిళలపై దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వలన తిరిగి పునరవతమవుతున్నాయని అన్నారు. మహిళలపై వివక్షత దాడులకు, దౌర్జన్యాలకు హత్యలకు వ్యతిరేకంగా స్త్రీ-పురుష సమానత్వం కై మహిళలందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పద్మ, ఈ.లక్ష్మి,సావిత్రి, డి. భాగ్య, తిరుమల, రాణీ, పుట్ట లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై విద్యుత్ పోరాట అమరుల స్ఫూర్తితో ఉద్యమిస్తాం

## -సిపిఎం నాయకులు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ తెలంగాణ చౌక్ వద్ద సిపిఎం, సిపిఐ (వామపక్ష పార్టీల) జిల్లా కమిటీల ఆధ్వర్యంలో బషీర్ భాగ్ విద్యుత్ పోరాటంలో అమరవీరులైన బాలస్వామి,రామకృష్ణ, విష్ణువర్ధన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించి. 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసు దేవరెడ్డి సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ నాటి తెలుగుదేశంలోని చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో విద్యుత్ చార్జీలు తగ్గించాలని, విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయకూడదని డిమాండ్ చేస్తూ 2000 సంవత్సరం ఆగస్టు 28వ తేదీన వామ పక్ష పార్టీల ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టారని ప్రజలు భారీ సంఖ్యలో హాజరై పోరాటాన్ని ఉధృతం చేస్తున్న దశలో చంద్రబాబు ప్రభుత్వం పాశవీకంగా కాల్పులు జరిపిందని ఈ కాల్పుల్లో బాలస్వామి, రామకృష్ణ విష్ణువర్ధన్, అమరులయ్యారని అనేకమంది గాయాలపాలు అయ్యారని అన్నారు. వారి త్యాగం వృధాగా పోలేదని నేటికీ వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు అందుతుందంటే ఆనాటి ఉద్యమస్ఫూర్తి నే అన్నారు. గృహ విద్యుత్తు పెరగకుండా బలహీన వర్గాలకు పేదలకు విద్యుత్ సరఫరా మంచినీటి, సరఫరాలకు స్థానిక సంస్థలకు ఇస్తున్న రాయితీలు ఆనాడు వామ పక్షాల ఆధ్వర్యంలో లక్షలాది మంది జరిపిన ఐక్య పోరాటం ఫలితంగానే నేడు విద్యుత్ చార్జీలు పెరగకుండా ఉన్నాయని అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం మళ్లీ విద్యుత్ మోటార్లకు మీటర్లు పెట్టి ప్రజల నుండి భారీగా పన్నులు వసూలు చేయాలని చూస్తుందని, విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు ప్రైవేటీకరణ చేసే దిశగా అడుగులు వేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న రైతు,కార్మిక వ్యతిరేక విధానాలపై వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కార్యచరణ రూపొందిస్తామని అన్నారు. ఇప్పటికి అనేకమంది రైతులకు రుణ మాఫీ కాలేదని, రైతుబంధు డబ్బులు జమ కావడం లేదని,డబల్ బెడ్ రూములు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు అందడం లేదని.

గత పాలకులు అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలనే నేటి పాలకులు అనుసరిస్తున్నారని ప్రజా సమస్యలపై నిరంతరం వామపక్ష పార్టీలు ఐక్యంగా బషీర్ బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు నరేష్ పటేల్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,కిన్నెర మల్లమ్మ, సిపిఎం నాయకులు జి. తిరుపతి,గజ్జల శ్రీకాంత్ ,పున్నం రవి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు నలువాల సదానందం న్యాలపట్ల రాజు, సదాశివ, సిపిఎం నాయకులు రాయి కంటి శ్రీనివాస్, రోహిత్, బోగేష్, ఆకాష్, సిపిఐ నాయకులు యుగేందర్, మచ్చ రమేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లిప్‌కార్ట్ సెల్లర్ కాన్క్లేవ్ 2024 తెలంగాణలోని విక్రేతలు సిద్ధం

**కరీంనగర్ ప్రతినిధి**



హైదరాబాద్‌లో జరిగిన ఆన్-గ్రౌండ్ సెల్లర్ కాన్క్లేవ్‌లో 200 మంది వినూత్నమైన విక్రేతలు పాల్గొన్నారు ఇంటరాక్టివ్ సెషన్‌లలో పాల్గొన్న సెల్లర్లు , మెరుగైన పరిజ్ఞానం పొందారు, వినియోగదారుల ప్రాధాన్యతలను అన్వేషించడం, కొనుగోలు పోకడలు పండుగ సీజన్ సంసిద్ధత కోసం వ్యూహాత్మక వృద్ధి ప్రణాళికలు అన్వేషించారు. భారతదేశంలోని స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, స్థానిక పారిశ్రామికవేత్తలకు సాధికారత అభ్యున్నతి కల్పించాలనే తమ దేశవ్యాప్త ప్రయత్నంలో భాగంగా తెలంగాణ, హైదరాబాద్‌లో ప్రభావవంతమైన అమ్మకందారుల సమ్మేళనాన్ని నిర్వహించింది. హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ సమ్మేళనంలో మార్కెట్ డైనమిక్స్, కస్టమర్ ప్రాధాన్యతలు వ్యూహాత్మక వృద్ధి అవకాశాలపై అవగాహనను పెంపొందించడానికి రూపొందించిన విజ్ఞాన సదస్సులలో పాల్గొనడానికి 200 మంది విభిన్నమైన విక్రేతలు సమావేశమయ్యారు. ది బిగ్ బిలియన్ డేస్ యొక్క 11వ ఎడిషన్‌కు ముందు నిర్వహించబడిన ఈ సెల్లర్ కాన్క్లేవ్, రాబోయే పండుగ సీజన్‌లో రాణించేలా అమ్మకందారులను అధునాతన సాధనాలు, నైపుణ్యాలు జ్ఞానంతో సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం విస్తరించిన నెట్‌వర్కింగ్ అవకాశాలను అందించింది, విక్రేతలు ఫ్లిప్‌కార్ట్ మధ్య సహకారాన్ని అందించింది. అదనంగా, విక్రేతలు తమ ఆన్‌లైన్ కార్యకలాపాలను మెరుగుపరుచుకోవడానికి తమ పోటీతత్వాన్ని పెంపొందించుకోవడానికి రూపొందించిన అధునాతన విశ్లేషణ సాధనాలు, డేటా ఆధారిత నిర్ణయాత్మక ప్రక్రియలను పరిచయం చేయడంతో ఆవిష్కరణపై ఫ్లిప్‌కార్ట్ దృష్టి సారించింది. పండుగ సీజన్‌లో కస్టమర్ల పెరుగుతున్న డిమాండ్‌లను తీర్చడానికి ప్లాట్‌ఫారమ్ యొక్క లాజిస్టికల్ సామర్థ్యాలను ఉపయోగించుకునేలా విక్రేతలను ప్రోత్సహిస్తుంది. కాన్క్లేవ్ మొత్తం, విక్రేతలు తమ ఆన్‌లైన్ కార్యకలాపాలను మెరుగుపరుచుకోవడంలో విలువైన పరిజ్ఞానం పొందారు. సమాచార నిర్ణయం తీసుకోవడానికి ఫ్లిప్‌కార్ట్ యొక్క అధునాతన విశ్లేషణ సాధనాలను ఉపయోగించారు. తమ విక్రేతల వ్యవస్థాపక స్ఫూర్తికి మద్దతునందించటంతో పాటుగా ఆవిష్కరణలను పెంపొందించాలనే ఫ్లిప్‌కార్ట్ యొక్క విశాలమైన కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం తమ వ్యాపార ప్రయత్నాలలో శ్రేష్ఠతను సాధించడానికి వారికి సాధికారత కల్పిస్తుంది, హైదరాబాద్ కాన్క్లేవ్ విజయవంతమైన నేపథ్యంలో, ఫ్లిప్‌కార్ట్ సెల్లర్ హబ్ అదనపు నగరాల్లో ఇలాంటి ఈవెంట్‌లను నిర్వహించడం ద్వారా ఈ ఊపును కొనసాగిస్తుంది. ఈ-కామర్స్‌లో అభివృద్ధి చెందడానికి సమర్థతలను సృష్టించేందుకు విక్రేతలను సన్నద్ధం చేయడానికి ఫ్లిప్‌కార్ట్ కొనసాగుతున్న ప్రయత్నాలలో ఈ సదస్సులు భాగం.

## పాండవలొంక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోతా

**- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం జాఫర్ ఖాన్ పేట శివారులోని అటవీ ప్రాంతంలో ఉన్న పాండవ లొంక సమస్యలను ఎమ్మెల్యే విజయరమణారావు దృష్టికి తీసుకుపోయి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ ఎంపీపీ కాంగ్రెస్ నాయకులు గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం జాఫరా?న్ పెట్ గ్రామ శివారులోని పాండవ లంకలో బుధవారం నందీశ్వరుడు, సూర్య భగవానులు, జోడు నాగదేవతలు, విఘ్నేశ్వరుడు, పార్వతి పరమేశ్వరులు, శ్రీ వేంకటేశ్వరుడు తదితర దేవత మూర్తుల విగ్రహాలను ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పాండవలొంక అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. పాండవుల లొంకను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే విజయ రమణారావు ఆధ్వర్యంలో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఎండి ఖలీముద్దీన్, పనాస మల్లయ్య, నాయకులు కలవేన రమేష్, యాదగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పై రైతులు ఆందోళన చెందవద్దు

**- జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రుణమాఫీ- 2024 లో భాగంగా రైతు కుటుంబ నిర్ధారణ ప్రక్రియలో భాగంగా కలవచర్ల గ్రామంలో రుణమాఫీ ప్రక్రియను జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆది రెడ్డి పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా రామగిరి మండలం లో ఉన్న బ్యాంకులలో రుణం తీసుకున్న కలవచర్ల గ్రామానికి చెందిన రైతుల రేషన్ కార్డు లేని వారు కుటుంబ నిర్ధారణలో భాగంగా కుటుంబంలో అందరి సభ్యుల ఆధార్ కార్డులు, ధ్రువీకరణ పత్రాలు మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ కు అందించడం జరిగింది. రుణమాఫీకి సంబంధించిన యాప్ లో సంబంధిత పత్రాలు అప్లోడ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ గుడికందుల, అం`వింద్, గంట వెంకటరమణ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగి దేవాలయం కు ఐరన్ డోర్ బహుకరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ హనుమాన్ దేవాలయంకు రిటైర్డ్ శ్రీరాంసాగర్ ఉద్యోగి కొప్పుల శేషగిరిరావు-వినోద తమవంతుగా ఐరన్ డోర్ ను బహుకరించారు. కరీంనగర్ లో నివాసం ఉండే శేషగిరిరావు సుమారు రూ. 14 వేల పైబడి ఖర్చుతో దీనిని తయారు చేయించారు. దీనిని దేవాలయం ముందు భాగంలో బిగించడం జరిగింది.

## మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పాత మార్కెట్ ఏరియాలో నూతనంగా నిర్మించిన మైసమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల పట్టణంలోని పాత మార్కెట్ కాంప్లెక్స్ లో నూతనంగా నిర్మించిన మైసమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ఈరోజు పద్మోత్తముల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం రోజున ఉదయం నుంచి పుణ్యా వచనం, గణపతి పూజ గోపుర స్థాపన,హోమాలు నిర్వహించారు. అనంతరం మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ప్రతిష్ట మహోత్సవ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య వైద్య శివప్రసాద్, ఆకునూరి బాలరాజు,ఏల్లె లక్ష్మీనారాయణ మ్యానప్రసాద్, కాముని వనిత,వెలుముల స్వరూప, ఆడెపు జగన్,కూరపాటి శ్రీశైలం హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

## వచ్చింది బెయిల్ మాత్రమే, తుది తీర్పు కాదు

**- కవిత బెయిల్ పై బిఆర్ఎస్ సంబరాలు చూస్తే నవ్వాలో ఏడవలో తెలియడం లేదు.**

**- బెయిల్ కోసం బిఆర్ఎస్ నాయకులు ఎక్కని గడపలేదు. మొక్కని దేవుడు లేడు.**

**- కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు లిక్కర్ కేసులో వచ్చింది బెయిల్ మాత్ర మేనని,తుది తీర్పు కాదని వ్యాఖ్యా నించారు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కవిత బెయిల్ పై బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న సంబరాలు చూస్తుంటే నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. బెయిల్ వచ్చిన సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ తాను కెసిఆర్ బిడ్డను అని అనడాన్ని ప్రస్తావించిన కేకే మహేందర్ రెడ్డి, కల్వకుంట్ల కవిత కెసిఆర్ బిడ్డ అన్న విషయంలో ఎవరికీ ఏ అనుమానాలు లేవన్నారు. కేసీఆర్ బిడ్డ కాబట్టే ఆమె ఎమ్మెల్సీ కాగలిగిందని, కేటీఆర్, హరీష్ రావులు ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా కాగలిగారు అని అన్నారు. కేంద్రంలోని బిజెపి,రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయ కారి ఒప్పందంలో భాగంగానే కవితకు బెయిల్ వచ్చిందన్న ఆయన, బిజెపి బీఆర్ఎస్ లు రెండు ఒకటేనన్నారు. గతంలో బిజెపి నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టును కెసిఆర్ ఏటీఎం గా వాడుకుంటున్నాడని విమర్శించి, దానిపై విచారణ మాత్రం చేయలేదని ఆరోపించారు. తండ్రి కేసిఆర్ మద్యం తాగుతాడు కాబట్టి బిడ్డ కవిత మద్యం వ్యాపారం చేసిందని ఆయన అన్నారు. కల్వకుంట్ల కవిత బెయిల్ కోసం హరీష్ రావు, కేటీఆర్ లు ఢిల్లీలో ఎక్కని గడపలేదు మొక్కని దేవుడు లేడు అని విమర్శించిన కేకే,అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర అభివృద్ధి కోసం కూడా అన్నిసార్లు ఢిల్లీకి వెళ్లలేదని ఎద్దేవా చేశారు. న్యాయ ప్రక్రియలో భాగంగా కల్వకుంట్ల కవితకు వచ్చింది బెయిల్ మాత్రమేనని తుది తీర్పు కాదని, ఈ విషయాన్ని టిఆర్ఎస్ శ్రేణులు గ్రహించాలని కేకే మహేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం నరసయ్య,పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,సీనియర్ నాయకులు వైద్య శివప్రసాద్, ఆకునూరి బాలరాజు ,జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత, పట్టణ మహిళా అధ్యక్షురాలు వెలుమల స్వరూప, జిల్లా కార్యదర్శి చందన, పార్టీ నాయకులు అడ్డగట్ల శంకర్, నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్,గుండ్లపల్లి గౌతం తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ నూతన ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలంలోని తడగొండలో శ్రీ పోచమ్మ తల్లి పునర్ నిర్మాణంలో భాగంగా బుధవారం రోజు నూతన ఆలయ నిర్మాణానికి భూమి పూజ వేద పండితులు సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కుల సంఘ నాయకులు,భక్తులు, ప్రజాప్రతినిధులు యువకులు, మహిళలు ,పాల్గొన్నారు.

# స్వల్ప, దీర్ఘకాలిక రుణాలతో రైతులకు బాసటగా నిలిస్తున్న సహకార బ్యాంకులు

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## - మంత్రి పొన్నంతో కలిసి నూతన సహకార బాంక్ భవనం ప్రారంభం

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలో ప్రాథమిక సహకార సంఘం గోడౌన్, జిల్లా సహకార సంఘం ఆధ్వర్యంలో సహకార బ్యాంక్ నూతన భవనంనురవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సహకార రంగంలో ఈ ప్రాంతం లో సేవలు అందిస్తున్న సహకార బ్యాంక్ సొంత భవనంలో అడుగు పెట్టి మరింత మెరుగైన సేవ లు అందివ్వనుందన్నారు.ఈ ప్రాంతంలో సింగిల్ విండో గోడౌన్ లో నిర్మాణాలు చేపట్టిందని, ప్రభుత్వం కూడా ప్రజలకు రైతులకు మెరుగైన సేవలు అందించడానికి సహకార బ్యాంక్ లు కూడా రుణాలు అన్ని వర్గాలకు ఇవ్వాలని వ్యక్తి గత రుణాల తో పాటు ఇతర దేశాల్లో చదువు కుంటున్న వారికి రుణాలు ఇచ్చే స్థాయికి సహకార బ్యాంకులు ఎదిగాయన్నారు.బ్యాంక్ చైర్మన్ లు అంకిత భావం తో పని చేయడం వల్లే సహకార బ్యాంక్ లు ఈ స్థాయికి ఎదిగాయని, సహకార



రంగంలో కొత్త ఒరవడి వైఎస్ఆర్ ముఖ్యమంత్రి అయినా తరువాత 2005 లో సహకార వైభవం మారిపోయిందన్నారు.గతంలో సింగిల్ విండోలో లోన్ తీసుకుంటే కట్టలేని పరిస్థితి ఉందని, ఇప్పుడు సహకార సంఘాలు ఒక్కరికే 60 లక్షలు ఇచ్చే స్థాయికి ఎదిగామన్నారు. వాణిజ్య బ్యాంక్ లతో ధీటుగా పోటీ పడి సహకార బ్యాంక్ లు ముందుకు వస్తున్నాయని,రైతులకు స్వల్పకాలిక ,దీర్ఘకాలిక రుణాలు ఇస్తూ బాసటగా ఉంటున్నా రన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 31 వేల కోట్లు బడ్జెట్ లో పెట్టారని, ఇప్పటికే 18 వేల కోట్లు రుణ మాఫీ పూర్తయిందన్నారు. పరస్పరం చేతి మార్పిడి ద్వారా బ్యాంకులు అభివృద్ధి చెందుతున్నయని,రాబోయే కాలంలో గోడౌన్ లు ,రైతులకు విత్తనాలు ,ఎరువులు అందుబాటులో తెచ్చే విధంగా ఉండాలన్నారు. రైతులకు అవసరమైన వంగడాలు మంచి విత్తనాలు ఇచ్చే కార్యక్రమం చేపట్టాలన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ ముందుకు వస్తామని, సహకార రంగంలో పొన్నం ప్రభాకర్ కి పట్టు ఉందన్నారు.దేశ స్థాయిలో సహకార సమావేశాల్లో ఆయన పాల్గొంటూ మరింత ముందుకు తీసుకుపోతున్నారని తెలిపారు.ఈ ప్రాంతంలో ప్రతి సమస్య పరిష్కారం ధ్యేయంగా మీ ముందు ఉంటామన్నారు.ఈ మధ్య కొన్ని బ్యాంకులు ఇబ్బందులు పెడుతున్నాయని, ఆ బ్యాంకు ల పై విచారణ కూడా నడుస్తుం దన్నారు.మనల్ని నమ్ముకున్న రైతుకు జవాబు దారిగా ఉంటూ ..బ్యాంకులు విషయంలో జిల్లా యంత్రాంగం రైతు తీసుకున్న రుణం ఎంత బ్యాంకులు వేస్తున్న లెక్కలు ఎంత దానిపై ప్రతి 3 నెలలకు ఒకసారి చూస్తుండాలని సూచించారు.

# గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలి

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య బోయినపల్లి.**

వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం రోజు బోయినపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డ్స్ ,వర్టికల్స్ అమలు తీరు,స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్, పెండింగ్లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల సి.డి ఫైల్స్ లను తనిఖీ చేసి స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. అధికారులు,సిబ్బందికి అంకితభావంతో విధులను నిర్వర్తించాలన్నారు.



నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని,విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని, గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం విపిఓ ల దగ్గర ఉండాలని ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయాలన్నారు. బ్లూ కోల్ట్ సిబ్బంది డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని, రాత్రి సమయాల్లో విధులు నిర్వర్తించే బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు, సస్పెక్ట్ లు, రౌడీ షీటర్లపై నిఘాను ఉంచాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై ,అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలన్నారు. ఎస్పీ వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ పృథ్వీందర్ గౌడ్ , సిబ్బంది ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సవరణ చట్టాన్ని సవరించాలి

## - టీ.స్కైలాబ్ బాబు

**సూర్య సిరిసిల్ల టౌన్**

హైదరాబాద్ బషీర్ బాగ్ చౌరస్తాలో విద్యుత్ పోరాటంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణించిన భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కార్యకర్తలు విష్ణువర్ధన్ రెడ్డి,రామకృష్ణ,బాలస్వామి లు అమరులై నేటికీ 24 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈరోజు సిపిఎం పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బి.వై.నగర్ లోని కామ్రేడ్ అమృత్ లాల్ శుక్లా కార్మిక భవన్ వద్ద వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు విప్లవ జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు టి.స్కైలాబ్ బాబు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారం లో ఉన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచ బ్యాంకు నిబంధనలకు తలొగ్గి విద్యుత్



ప్రైవేటీకరణ కోసం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం ఆధ్వర్యంలో వామపక్ష పార్టీల సహకారంతో చేపట్టిన విద్యుత్ పోరాటంలో హైదరాబాద్ బషీర్బాగ్ చౌరస్తాలో పోలీసులు జరిపిన కాల్పుల్లో అమరులైన వారి త్యాగాల ఫలితంగానే ఈ ప్రభుత్వాలు ప్రజలకు ఉచిత విద్యుత్ ను అందిస్తున్నాయన్నారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చి రైతులకు,ప్రజలకు నష్టం చేకూర్చే విధానాలను అవలంబిస్తుందని,అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ప్రకటించిన గృహ జ్యోతి పథకాన్ని ప్రజలకు పూర్తిస్థాయిలో వర్తింపజేయడం లేదని మండిపడ్డారు.అమర వీరుల పోరాట స్ఫూర్తితో ప్రజలందరూ చైతన్యమై రాబోయే రోజుల్లో ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూషం రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజనీకాంత్,సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్,కోడం రమణ,జవ్వాజి విమల తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, ప్రభుత్వ విప్ నకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అర్చకులు అద్దాల మండపంలో మంత్రి, విప్, కలెక్టర్, ఎస్పీకి ఆశీర్వచనం అందజేశారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధించాలి

## - పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం,మోడల్ స్కూల్ లలో పిఆర్టియు టిఎస్ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన నాలుగు విడతల డిఏ బకాయిలను వెంటనే చెల్లించుటకై జీవోను విడుదల చేయాలని,పదోన్నతుల ద్వారా ప్రాథమిక పాఠశాలలో ఏర్పడిన ఖాళీలలో విద్యా వాలంటీర్లను నియమించాలని కోరారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 2004 సెప్టెంబర్ నుండి నియామకమైన ఉద్యోగ ఉపాధ్యాయులకు కంట్రిబ్యూటరీ పెన్షన్ స్థానంలో యూనిఫైడ్ పెన్షన్ కాకుండా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులకు మినిమం స్కేలు వర్తింపజేయాలని,వారికి అన్ని రకాల సెలవులు వర్తింపజేయాలి,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలను చెల్లించాలని,నూతన పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని ఉద్యోగ ఉపాధ్యాయులకు కొత్త వేతనాలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు బొంగు లింగయ్య,సత్తయ్య,రాష్ట్ర బాధ్యులు కామినేని నీలి శ్రీనివాస్,దుబ్బాక ప్రభాకర్, ధర్మారెడ్డి తిరుపతిరెడ్డి,జిల్లా బాధ్యులు గుర్రం దేవదాస్ గౌడ్,గోలి రాజు,ఐరెడ్డి సాంబారెడ్డి, ఎల్లంకి శ్రీనివాస్,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుని ఘనంగా సన్మానం

**సూర్య బోయినపల్లి**



జెడ్ పి హెచ్ ఎస్ మల్లాపూర్ పాఠశాల ఉపాధ్యాయులు సాన రవీందర్ ఉద్యోగ విరమణ కార్యక్రమం పాఠశాలలో ప్రధా నోపాధ్యాయులు రామారావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఉపా ధ్యాయులు మాట్లాడుతూ 39 ఏండ్ల ఉపాధ్యాయ వృత్తిలో ఎన్నో విశిష్టమైన సేవలు అందించి విద్యార్థులను ఉన్నత స్థానాల్లో నిలబెట్టారని కొనియా డారు. ఉద్యోగ విరమణ అనంతర జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని మరింత సేవలు కొనసాగించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో టీపియుఎస్ జిల్లా అధ్యక్షులు గసికంటి శ్రీనివాస్ ఉపా ధ్యాయులు చంద్రం, శ్రీనివాస్, షరీఫోద్దీన్, గంగ, విజయ, కుమారస్వామి బంధు మిత్రులు పాల్గొన్నారు.

# తిరుమల తరహాలో వేములవాడలో నిత్యాన్నదాన సత్రం

## - సత్రం నిర్మాణానికి దాతలు ముందుకు రావాలి - భక్తులకు వేగంగా దర్శనం, మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు

## - బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య వేములవాడ: 5**

తిరుమల తరహాలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తుల సౌకర్యార్థం నిత్యాన్నదాన సత్రాన్ని ఏర్పాటు చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి మంత్రి బుధవారం రాగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, ప్రభుత్వ విప్ నకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అర్చకులు అద్దాల మండపంలో మంత్రి, విప్, కలెక్టర్, ఎస్పీకి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, రానున్న కార్తీకమాసంలోగా భక్తులకు నిత్యాన్న సత్రం అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సత్రం ఏర్పాటుకు దాతలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని మంత్రి కోరారు. రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ ఆలయం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తులకు స్వామివారి దర్శనం వేగంగా కల్పించేందుకు, మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఆలయ అభివృద్ధికి శృంగేరి పీఠం, పండితులు, భక్తుల సూచనల మేరకు ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. రాజన్న కోడెల సమస్యలను పరిష్కరించామని గుర్తు చేశారు. రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం, మంత్రులు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ ఏడాది శ్రావణ మాసం ఆరంభం నుంచి భక్తుల కోసం బ్రేక్ దర్శనాన్ని అమల్లోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఇప్పటిదాకా 1400 మంది భక్తులు దర్శించుకోగా, దాదాపు రూ. 15 లక్షల ఆదాయం సమకూరిందని వెల్లడించారు. ఇప్పటికే 1500 కోడెల కలెక్టర్ అధికారులతో కలిసి రైతులకు అందజేశామని తెలిపారు. అలాగే కోడెల కోసం మూడు షెడ్లు నిర్మించామని, మరొకటి నూతనంగా నిర్మిస్తున్నామని వివరించారు. కోడెలకు దాణా, పచ్చి గడ్డి అందజేస్తున్నామని తెలిపారు. భక్తులకు వసతి కల్పించేందుకు గదులు నిర్మించే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి రూ. 50 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని వెల్లడించారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి.వేములవాడ లో 300 %మీూ% గోదాం, %్రూాజూ% ఆన్లైన్ సర్వీస్ డిజిటల్ సేవా కామన్ సర్వీస్ సెంటర్ ను, ది కరీంనగర్ జిల్లా సహకార బ్యాంక్ లి. వేములవాడ శాఖ నూతన భవనాన్ని, బ్యాంక్ ఏటిఎం ను మంత్రి, విప్, నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు తో కలిసి ప్రారంభించారు. సహకార బ్యాంక్ నుండి విద్యా లోన్ ,గృహ లోన్, స్వయం ఉపాధి లోన్ చెక్కులు మంత్రి, విప్ పంపిణీ చేశారు. ఇప్పుడు దేశంలో ఎక్కడ లేని విధంగా మొదటి




దశ లో లక్ష ,రెండో దశ లక్ష 50 వేలు ,మూడో దశలో రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేశామని, 2018 డిసెంబర్ 12 ముందు లోన్ తీసుకొని బకాయిలు ఉన్నవారు, 2023 డిసెంబర్ 9 తరువాత తీసుకున్న వారికి లోన్ మాఫీ కాలేదని స్పష్టం చేశారు. 265 రోజుల్లో 85 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, 2500 కోట్ల రూపాయలు విలువైన ఉచిత టికెట్లపై ఉచిత ప్రయాణం చేశారని తెలిపారు. వేములవాడ, కొండగట్టు, ఇతర ఆలయాలకు పోవాలన్న బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని వివరించారు. యావత్ తెలంగాణ లో 70 శాతానికి పైగా మంది 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వాడుకుంటున్నారని, రూ. 500 కి గ్యాస్ అందిస్తున్నామని తెలిపారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు.వచ్చే నెల 17వ తేదీ నుంచి ప్రజా పాలనలో భాగంగా ఆరు గ్యారంటీల అమలు దరఖాస్తులు స్వీకరిస్తామని, నూతన రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ప్రభుత్వ విప్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ కోసం 31 వేల కోట్లు బడ్జెట్ లో పెట్టారని, ఇప్పటికే 18 వేల కోట్లు రుణ మాఫీ పూర్తయిందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి, వైస్ చైర్మన్ బింగి మహేష్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అర్బన్ తాసిల్దార్ మహేష్ కుమార్, వేములవాడ పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, ఆయా సంఘాల చైర్మన్లు డైరెక్టర్లు పాల్గొన్నారు.

# క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## -క్రీడలకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ -రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఇక్కడి ఎన్టీపీసీ జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి రామగుండం మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ క్రీడలు, క్రీడల నిర్వహణకు తెలంగాణ రాష్ట్రం కేరాఫ్ అడ్రస్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని వివరించారు. 2036



ఒలింపిక్స్ నిర్వహణ అవకాశం ఇండియాకు దక్కితే హైదరాబాద్‌ను ప్రధాన వేదికగా మార్చేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ని ప్రారంభించేందుకు సన్నహాలు జరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు మళ్లీ పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని క్రీడాప్రాంగణాల్లో సౌకర్యాలను మెరుగు పరిచే పనులు ప్రారంభమయ్యాయని రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ పోటీల్లో రామగుండం ఈస్ట్, రామగుండం వేస్ట్ జోన్ ల తోపాటు అంతర్గాం, పాలకుర్తి మండలాలకు చెందిన బాల బాలికలు అండర్ 14, అండర్ 17 విభాగాలలో కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరాజ్, బాలికల హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జింక మల్లేశం తదితరులతోపాటు పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 30లోగా సీఎంఆర్ బకాయిలు చెల్లించాలి

## - రా రైస్ మిల్లర్ల సమావేశంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

2023 24 సంవత్సరపు వర్షాకాలానికి సంబంధించిన సీఎంఆర్ బకాయిలను సెప్టెంబర్ 30లోగా చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు రైస్ మిల్లర్లను ఆదేశించారు. బుధవారం ఆయన కార్యాలయంలో రా రైస్ మిల్లర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం గతంలో నిర్దేశించిన గడువును పొడిగించిందని మిల్లర్లు ఈ గడువు తేదీలోపు తమకు కేటాయించిన సీఎంఆర్ ను ప్రభుత్వానికి చెల్లించాలని అన్నారు. పౌరసరఫరాల శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది తమకు కేటాయించిన విధంగా రైస్ మిల్లుల నుండి సీఎంఆర్ ను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనిపై అధికారులు ఎప్పటికప్పుడు తమకు నివేదికలు సమర్పించాలని, ఎఫ్సీఐ అధికారులు సీఎంఆర్ ను గోదాములలో సరిపడేలా స్థలం కేటాయించాలని, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు ధాన్యాన్ని తరలించేందుకు అవసరమైన హమాలీలు, కూలీలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలి

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## - డయల్ 100 కాల్ పట్ల తక్షణమే స్పందించాలి

**సూర్య వేములవాడ**

వార్షిక తనిఖీల్లో భాగంగా వేములవాడ రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తనిఖీ చేశారు స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డ్స్ ,వర్టికల్స్ అమలు తీరు,స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్, పెండింగ్లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల సి.డి ఫైల్స్ లను తనిఖీ చేసి సర్కిల్ పరిధిలోస్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు సిఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూపోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. అధికారులు,సిబ్బందికి అంకితభావంతో విధులను నిర్వర్తించాలన్నారు.నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని,విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని, గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం విపివో ల దగ్గర ఉండాలని ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయాలన్నారు.బ్లూ కోల్ట్ సిబ్బంది డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని, రాత్రి సమయాల్లో విధులు నిర్వర్తించే బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు, సస్పెక్ట్ లు, రౌడీ షీటర్లపై నిఘాను ఉంచాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై ,అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలన్నారు.ఎస్పీ వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ మారుతి, సిబ్బంది ఉన్నారు.

# పి.హెచ్.సిల్లో ప్రసవాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**సూర్య కొత్తపల్లి**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు జరిగేలా చూడాలని, ఆ దిశగా వైద్య సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలి అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. వార్డులను పరిశీలించి చికిత్స పొందుతున్న రోగులను వైద్య సదుపాయం గురించి అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించారు. పలు రికార్డులు పరిశీలించి విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భం దాల్చినప్పటి నుండి గర్భిణీ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సరైన సూచనలు చేయాలని, వైద్యం అందించాలని అన్నారు. మొదటి నుండీ గర్భిణీ ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన పెంచుకుని సాధారణ ప్రసవానికి ప్రాధాన్యత ఇవ్వాలని వైద్యురాలికి సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న వార్డులలో ఏర్పాటు చేసిన టీవీలలో ఆరోగ్యం, అంగన్‌వాడీ సేవలు, సానిటేషన్, డ్రైడే వంటి అవగాహన కార్యక్రమాలు ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

### మల్కాపూర్ అంగన్‌వాడీ కేంద్రం సందర్శన

అనంతరం కొత్తపల్లి మండలంలోని మల్కాపూర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం పరిశీలించారు. చిన్నారులను ఆకట్టుకునేలా అంగన్‌వాడీ కేంద్రానికి వేయించిన పేయింటింగ్స్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు ఇదేవిధంగా పేయింటిగ్స్ వేయించాలని, 'అంగన్‌వాడీ ప్రాథమిక పాఠశాల' బోర్డులను ఏర్పాటు చేయించాలని జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతిని ఆదేశించారు. ఈ సందర్భంగా చిన్నారుల ఎత్తు, బరువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. 'ఆరోగ్య మహిళ' కార్యక్రమంలో భాగంగా 13 సంవత్సరాలు దాటిన మహిళలు, బాలికల వివరాల నమోదు గురించి అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, ఎం.పి.డి.ఓ ప్రభు, ఎం.పి.ఓ పి.వి.నర్సింహారెడ్డి, కొత్తపల్లి పి.హెచ్.సి వైద్యురాలు నాజియా పాల్గొన్నారు.



# పంటల బీమాపై స్పష్టత కరువు

## - మార్గదర్శకాలు విడుదల చేయని ప్రభుత్వం - అయోమయంలో అన్నదాతలు

**సూర్య తోనరావుపేట**

ప్రతికూల పరిస్థితుల్లో పంటలు దెబ్బతింటే అన్నదాతకు అండగా ఉండటం కోసం ఫసల్ బీమా యోజన అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కానీ ఇప్పటి వరకు మార్గదర్శకాలు విడుదల చేయలేదు. దీంతో ఈ సీజన్లో బీమా ఉంటుందా లేదా అని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రైతులపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ప్రీమియం చెల్లించాలని నిర్ణయం తీసుకుంది. కానీ వరి, మొక్కజొన్న ,పెసర,కంది పంటల సాగు పూర్తయింది.మండలంలో వరి నాట్లు కూడా పూర్తయ్యాయి. ఐదేళ్లుగా రాష్ట్రంలో పసల్ బీమాఅమలుకు నోచుకోలేక పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వడగండ్లు, వర్షాలు, వరదలు, ఈదురు గాలులుకు పంటలకు నీరు అందక నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందలేదు. గతంలో కేంద్రం 40 శాతం, రాష్ట్రం



ప్రభుత్వం 40 శాతం, రైతులు 20 శాతం ప్రీమియం చెల్లించేవారు. తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకంలో నుంచి బయటకు వచ్చింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీమా అవశ్యకతను గుర్తించి పథకాన్ని పునరుద్ధించాలని నిర్ణయించింది. కానీ మార్గదర్శకాలు విడుదల చేయలేదు. దీంతో అన్ని పంటలకు వర్తిస్తుందా, పంట వివరాలు నమోదు ఆధారంగా వర్తింప చేస్తారా అనే సంశయం రైతుల్లో నెలకొంది.

### రైతులకు భరోసా కల్పించాలి.

**- (జగిడి శేఖర్ రెడ్డి ,రైతు)**



రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా అమలు చేస్తామని చెప్పడం హర్షణీయం. పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలి. ఈ పథకం మార్గదర్శకాలు విడుదల చేసి ఈ సీజన్ నుంచే అమలు చేయాలి.

### ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు

**- హేమాజి (ఏఈవో కొలనూర్)**

ఇప్పటి వరకు ఫసల్ బీమా మార్గదర్శకాలు విడుదల కాలేవు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు చేపడతామన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కుతోనే బీఆర్ఎస్ నేతకు బెయిల్

**-కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు**

**సూర్య -కోరుట్ల**



ఢిల్లీ లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ నేతకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కుతోనే జరిగిందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతకు బెయిల్ వస్తుందన్న విషయం ఊహించిందేనని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కుతోనే బెయిల్ వచ్చిందని పేర్కొన్నారు. మొన్నటివరకు చీకటి ఒప్పందాలతో కాంగ్రెస్ ను దెబ్బతీయాలని చూశారని కానీ పార్లమెంటు ఎన్నికలకు వచ్చేసరికి బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కయ్యాయని ఆరోపించారు. బీజేపీకి బీఆర్ఎస్ దాసోహం అయిందనికేటీఆర్, హరీశ్ లు ఢిల్లీలో బీజేపీ నేతలకు ఆపద మొక్కులు మొక్కారని అన్నారు. బీజేపీ నేతల ఇళ్ల చుట్టూ తిరిగి కవితకు బెయిల్ తెచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల కుమ్మక్కు రాజకీయాలు బయటపడ్డాయని, తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. ఇక బీజేపీలో బీఆర్ఎస్ విలీనం ఒక్కటే మిగిలిందని అన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన పన్నాల అంజిరెడ్డి

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బుధవారంపన్నాల అంజిరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సమక్షంలో మార్కెట్ కమిటీ కార్యాలయంలో పదవి బాధ్యతలను స్వీకరించారు. అలాగే వైస్ చైర్మన్ గా పుల్లూరి వెంకటేష్ కమిటీ సభ్యులుగా పల్లపు రాజు, దోడ బాపురెడ్డి, బొల్లె నరసయ్య, పడాల కవిత, పోతుగంటి వెంక గౌడ్, జక్కుల రాజమ్, ఏనుగు బలవంత రెడ్డి, శ్రీరాముల అమరేందర్, జగన్నాథ్ లక్ష్మణ్, మహమ్మద్ అయూబ్, అల్లాడి శ్రీనివాస్, అబ్దుల్ వాసి ద్లు హాజరయ్యారు. అనంతరం అంజిరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్డు నిర్మాణం పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సత్యం

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి కోసం వచ్చే భక్తులకు పార్కింగ్ వద్ద మరుగుదొడ్డి నిర్మాణం కోసం అమెరిక నివాసి డాక్టర్ అనుజా యన్ రామ్ భర్త డాక్టర్ సంజయ్ రామ్ తన సొంత ఖర్చు 10 లక్షల తో 10 సీట్లు కెపాసిట్ నిర్మించుతున్న మరుగుదొడ్ల నిర్మాణం పనులను బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రామకృష్ణ రావు కాంగ్రెస్ మల్ల అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ముత్యంశంకర్ గౌడ్ నేరెళ్ల సతీష్ రెడ్డి ముత్యాల నర్సింహారెడ్డి కోలకాని మారుతి హరినాథ్ ఏఎస్ ఐ చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ గౌడ్ ను పరామర్శించిన జువ్వాడి

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామంలో ఇటీవలే కుక్క అడ్డు రావడం వల్ల ప్రమాదానికి గురై కుడి కాలుకి శస్త్ర చికిత్స జరిగి విశ్రాంతి తీసుకుంటున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్ గౌడ్ ని బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, మెట్పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, నాయకులు బొల్లె నరసయ్య, అజయ్, స్థానిక మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ ప్రియాంక, నాయకులు నరేష్, సుధీర్, అంజయ్య, సాయి, రాజేందర్, మారుతి పాల్గొన్నారు.

### బిజి బిజి మోడల్ స్కూల్ బాలికల హాస్టల్లో పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ లో అసిస్టెంట్ కుక్ వాచ్మెన్ పోస్టుల భర్తీకి బుధవారం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో తహసీల్దార్ ప్రసాద్ ఇన్చార్జి ఎంఈఓ ఆనందరావు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అసిస్టెంట్ కుక్కు పోస్టుకు ఐదుగురు అటెండర్ పోస్ట్ కు ఏడుగురు మోడల్ స్కూల్ బాలికల హాస్టల్లో అసిస్టెంట్ కు పోస్టుకు ఇద్దరు వాచ్మెన్ పోస్ట్ కు ముగ్గురు దరఖాస్తులు చేసుకున్నారు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థుల అర్హత సర్టిఫికెట్లు మండల నివాసుల అయి ఉన్న సర్టిఫికెట్లను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీజీబీఎస్ఓ రజిత పాల్గొన్నారు.

## బాగా చదవి అన్నింట్లో రాణించాలి

**- డిఈవో జనార్ధన్ రావు**

**సూర్య, హుజురాబాద్ రూరల్**

పిల్లలకు చదువుపై శ్రద్ధ ఉండాలని, బాగా చదివి పదవ తరగతిలో రాణించాలని జిల్లా విద్యాధికారి వెంకట సూర్య జనార్దన్ రావు అన్నారు. బుధవారం హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లి గ్రామంలోని జడ్పీపిఎస్ పాఠశాలలో విద్యార్థులతో ఆయన మాట్లాడారు. చదవడం పై ఎక్కువ శ్రద్ధ చూపించాలని అన్నారు. రాష్ట్ర గవర్నర్ నుండి సిఎం, విద్యాశాఖ మంత్రి, ఎస్పిడి, కలెక్టర్, డిఈఓ, ఎంఈవో ల పేర్లు అడిగి, ప్రతి ఉన్నత పాఠశాలలో ఉన్న ఐఎఫ్పి (ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్) ని ప్రతి విద్యార్థి ఉపయోగించడ%శీ% పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి టీచర్ విద్యార్థిని, విద్యార్థులను దత్తత తీసుకొని వారు ఎలా చదువుతున్నారో చూస్తూ అన్ని రంగాల్లో రాణించేలా, చదువే రాకపోతే వివిధ భాషల్లో ఉన్న లెటర్ ను కూడా చదవకపోతే, రాబోవు కష్టాలను తెలియ పరుస్తూ జీవన ప్రమాణాలను నేర్పించాలన్నారు. భాష ఉపాధ్యాయులే కాకుండా సబ్జెక్టు ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల దత్తత పై శ్రద్ధ చూపించాలని అన్నారు. చదువులో చురుకైనా విద్యార్థులకు చిన్న విద్యార్థులను అటాచ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, బేతి తిరుపతి రెడ్డి, ఆవుల పద్మశ్రీ, ఎం. వెంకట రమణ, ఇర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎం. రమేష్ బాబు, పిడి సత్యానందం తదితరులు పాల్గొన్నారు.



## మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి పట్టణంలోని హనుమంతునిపేట (రాంపల్లి) రైల్వే గేటు వద్ద మరియు చందపల్లి వద్ద గల డబుల్ బెడ్ రూం లకు డి.ఎం.ఎఫ్.టీ ప్యాకేజీ 2 ద్వారా రూ. 3.45 కోట్ల రూపాయలతో మౌళిక సదుపాయాలయిన రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణం మరియు నీటి సరఫరా అలాగే విద్యుత్ సరఫరా కు ఆనందంగా దాదాపు మొత్తం కలిసి రూ. 5 కోట్ల నిధులతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), మున్సిపల్ చైర్మన్ లతో కలిసి నూతన పనులకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణ శ్రీ , పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, పెద్దపల్లి తహసీల్దార్, మున్సిపల్ సిబ్బంది, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, డబుల్ బెడ్ రూం లబ్దిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఇబ్రహీంపట్నం మార్కెట్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన రాజు

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్గా బోరిగం రాజు బుధవారం వ్యవసాయ మార్కెట్లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి జువ్వాడి నరసింహారావు జువ్వాడి కృష్ణారావు ల సహకారంతో నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తానని తెలిపారు.మార్కెట్లో సిసి ప్లాట్ఫార్ము షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ కంటి మోహన్ రెడ్డి లతో పాటు పలువురు మార్కెట్ చైర్మన్ రాజును ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి సురేందర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ మాజీ ఎంపీపీ పుష్పలత మాజీ సి డి సి చైర్మన్ సుగుణాకర్ రావు మాజీ ఎంపీటీసీ తిమ్మని రాములు తదితరులు పాల్గొన్నారు.

## హౌస్ టూ హౌస్ సర్వే పరిశీలన

**సూర్య ఇబ్రహీం పట్నం**



అమ్మక్కపేట్ గ్రామములో హౌస్ టూ హౌస్ సర్వే పరిశీలన కోసం జిల్లా అడిషనల్ కలెక్టర్ ( రాంబాబు) రెవెన్యూ , కోరుట్ల ఆనంద కుమార్ పరిశీలన చేశారు. ఈ నెల 5 వ తేదీ లోపు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలు నమోదు, సవరణలు చేయాలని తెలిపినారు.వీరి వెంట తహసీల్దార్ గిర్దవార్ రమేష్ నవనీత, రామ లక్ష్మి పాల్గొన్నారు.

## శారద విద్యానికేతన్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి మండలంలోని శారద విద్యానికేతన్ పాఠశాల లో ఘనంగా శ్రీకృ ష్ణ జన్మాష్టమి వేడుకలు జరిగాయి. విద్యార్థిని,విద్యార్థులు ఆట పాటలతో అలరి ంచారు. ఈ కార్యక్రమం పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య పునరుద్ధరణ హామీ ఏమైంది సీఎం గారు

## - ముఖ్యమంత్రికి మానవ హక్కుల వేదిక బహిరంగ లేఖ

**సూర్య, జమ్మికుంట**



ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య పునరుద్ధరణ చేస్తామని ఇచ్చిన హామీ ఇంతవరకు అమలు చేయడం లేదని మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖను జమ్మికుంటలో మానవ హక్కుల వేదిక సభ్యులు భావసారూప్యత గల సామాజిక కార్యకర్తలు విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆరు హామీల తో పాటు రాష్ట్రంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉంటుందనే ఏడో హామీని ఇచ్చారని వారు తెలిపారు. కానీ గత తొమ్మిది నెలలుగా రాష్ట్రంలో ఆ విషయంలో ఎటువంటి పురోగతి లేదన్నారు. గత పరిపాలనలో లాగానే ప్రజల భావ ప్రకటనా స్వేచ్ఛపై, ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులపై, ప్రజల గౌరవంపై పోలీసుల అత్యాచారాలు యధావిధిగా కొనసాగుతున్నాయని ఆరోపించారు. సభలు, సమావేశాలు, నిరసనలకు ఎప్పటిలాగానే అనుమతి ఇవ్వటం లేదని, నిరసనలు తెలియజేసే సంఘాలను ముందస్తు అరెస్టుల పేరిట రాజ్యాంగ విరుద్ధంగా ఇంటి వద్ద నుండి పట్టుకెళ్ళి పోలీస్ స్టేషన్ లో బంధిస్తున్నారని తెలిపారు. నిరసనకారులపై లాఠీలు ఝులిపించడం యధావిధిగా జరుగుతున్నదని, పోలీస్ స్టేషన్లలో దొంగతనం పేరు మీద బలహీన వర్గాల వారిని, మహిళలను చిత్రహింసలు పెట్టడం ఎప్పటిలాగే కొనసాగుతున్నదన్నారు. ఈ పోలీసు అత్యాచారాలకి సహజంగానే పేద వర్గాలు, నిమ్న కులాలు, ప్రత్యేకించి దళితలు ఎక్కువగా బలి అవుతున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిస్థితిలో మార్పు తీసుకొస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఈ దిశగా ఇంకా ఎటువంటి విధానపరమైన చర్య తీసుకోకపోవటం మంచిది కాదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను స్వయంగా హోం మంత్రి కూడా కాబట్టి, వెంటనే ఏడవ హామీ అమలు విషయం సమీక్షించాలని హక్కుల సంఘాలు, మేధావులు, ముఖ్యంగా దళితుల, స్త్రీల, ఆదివాసీల మైనారిటీల కోసం లాభాపేక్ష లేకుండా పనిచేస్తున్న సంఘాల బాధ్యులతో విస్తృత సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిపాలన కొనసాగే విధంగా ముఖ్యమంత్రి వెంటనే కార్యాచరణ తలపెట్టాలని లేఖ ద్వారా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. తిరుపతయ్య, సభ్యులు ఎస్. అచ్యుత్, ఎం. కిరణ్, కొత్తూరు కుమార్, ఆర్. సమ్మయ్య, సదానందం, ఆర్.అంచు, తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ బాధ్యులు గుంటి సామ్రాజ్యం, మోహన్, రాజేష్, భారత్ బచావో నాయకులు బి. సదానందం, పి. వెంకట్రాజం ( మాజీ ఎంపీపీ), వేల్పుల రత్నం, కె. శామ్యూల్, ఓదెలు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పాలనలో రైతే రాజు
# అర్హులందరికీ రుణమాఫీ చేస్తాం

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతే రాజు అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి మండలం రాగినేడులో అప్పన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సొసైటీ నిధులు రూ. 20 లక్షలతో నిర్మించనున్న గోదాం నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 8 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేసి నిధులు కేటాయించిందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రూ. 2 లక్షలు రుణమాఫీ చేశామని చెప్పారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేసి తీరుతామని భరోసా ఇచ్చారు. సాంకేతిక కారణాలతో కొందరు రైతులకు రుణమాఫీ కాలేదని వాటిని రాష్ట్ర ప్రభుత్వం సరి చేస్తోందన్నారు. రైతులు ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు నమ్మొద్దని, ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం మేలు చేస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం సొసైటీ పాలకవర్గం, గ్రామస్థులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో విండో ఛైర్మన్ చింతపండు సంపత్, సిఈఓ తిరుపతి, డైరెక్టర్లు సోమ చంద్రయ్య, చింతపండు మల్లయ్య, యెల్లంకి స్వామి, తాడిషెట్టి సదయ్య, గండు వెంకన్న, కొత్త వెంకటమ్మ, లోకిని శారద, ఎడెల్లి శంకరయ్య, గుమ్మడి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనం నిందితుడు అరెస్ట్, రిమాండ్‌కి తరలింపు

**సూర్య ముస్తాబాద్**



వేములవాడ మండలం జయ్యరము గ్రామానికి చెందిన దప్పుల వంశీ 23 అనునతడు గంజాయికి అలవాటు పడి హైదారాబాద్ లో సినిమాటోగ్రఫీ కోర్సు చేస్తూ జల్సాలకు అలవాటు పడి హైదరాబాద్ నుండి వేములవాడ కు వచ్చి అక్కడ తెలిసిన వ్యక్తుల వద్ద నుండి గంజాయి కొని అందులో కొంత తాను సేవించి మిగిలిన గంజాయిని ఎక్కువ ధరలకు అమ్ముకొని డబ్బులు సంపాదించేలానే ఉద్దేశ్యముతో,ముస్తాబాద్ లో ఎవరికైనా కోనుగోలు చేద్దమనే వస్తున్న క్రమములో నమ్మదగిన సమాచారం మేరకు సిఐ మొగిలి ఎఎం ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద నిందితుడిని అదుపులో తీసుకొని 100 గ్రాముల గంజాయి ఒక యాక్టివా స్కూటీ మొబైల్ ఫోన్ స్వాధీనము చేసుకొని కేసు నమోదు చేసి నేరస్తుడిని రిమాండ్‌కి తరలించడం జరిగింది.

## రైతులు రుణమాఫీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- ఏఓ దుర్గ రాజు**

**సూర్య చందుర్తి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకాన్ని చందుర్తి మండల రైతులు షెడ్యూల్ ప్రకారం తమ గ్రామాలలోకి అధికారులు వచ్చినప్పుడు వారికి కుటుంబ నిర్ధారణ రుణమాఫీ ధ్రువ పత్రాలను చూపించి అధికారులకు సహకరించి రుణమాఫీ పొందాలని బుధవారం రోజున మండల కేంద్రంలోని పాత్రికేయులుసమావేశంలో మండల వ్యవసాయ అధికారి దుర్గారావు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డులో పేరు తప్పు పాస్ పుస్తకాల సరైన ధ్రువపత్రాలు నమోదు కాకుండా రుణమాఫీ పొందలేని లబ్ధిదారులు ధ్రువ పత్రాలను సమర్పించి రుణమాఫీ బంగారం అన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శ

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని మామిడిపల్లిలో విషం జ్వరంతో సోమవారం లక్ష్మారెడ్డి మృతి చెందా డు. బాధిత కుటుంబాన్ని బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.వీరి వెంట ఎల్లారెడ్డి,సతీష్ రెడ్డి,మహిపాల్,సాయి ఉన్నారు.



## మున్సిపల్ కార్మికులకు రెయిన్ కోట్ల పంపిణీ

**సూర్య-గోదావరిఖని**



రామగుండం నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు బుధవారం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ రెయిన్ కోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు అందించే అన్ని ప్రయోజనాలను వర్తింప చేయడం జరుగుతుందని, క్షేత్ర స్థాయి సిబ్బందికి రెయిన్ కోట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ కార్మికులకు పని ముట్లు, రక్షణ సామగ్రి, చెప్పులు, కొబ్బరి నూనె, బెల్లం, దుస్తులు క్రమం తప్పకుండా ప్రతి ఏటా ఇస్తున్నామని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ముస్తఫా, నాయకులు పాతపల్లి ఎల్లయ్య, పెద్దెల్లి ప్రకాష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మురళీధర్ రావు, వై.యాకయ్య, వేల్పుల కుమారస్వామి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా మెప్మా సిబ్బందితో నగర మేయర్, కమిషనర్ సమావేశం నిర్వహించారు. 31 న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటి, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి లబ్దిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా చూడాలని కోరారు.

## చత్రపతి ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని ధర్మాజీపేట గ్రామం లో చత్రపతి శివాజీ యువసేన యూత్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన శివాజీ విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు బలుసు రంజిత్ పటేల్ మాట్లాడుతూ శివాజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క యువత కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యువసేన యూత్ అధ్యక్షులు బలుసు రంజిత్ పటేల్,ఉపాధ్యక్షులు వాకటి గంగారెడ్డి గూగుల్ పరశురాం,కోశాధికారి కుంభం మహేష్ ప్రధాన కార్యదర్శులు పాలకుర్తి వెంకటేష్,ఐలవేణి నరేందర్,సలహాదారులు భూమయ్య, శేఖర్, నిమ్మల తిరుపతి,ధర్నావేని శ్రీనివాస్,పంబాల గంగన్న,భుఖ్య సుమన్,లక్కం వినయ్,మల్లేష్ అండ్ యూత్ సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు ముత్యంరెడ్డి,నాయకులు మారంపల్లి హరీష్, గూగుల్ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఉద్యోగం ఒక వరం

**-ఇంచార్జ్ జీఎం కొలిపాక**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి ఉద్యోగం ఒక వరంలాం టిదని ఏపీఏ ఇంచార్జి జిఎం కొలిపాక నాగేశ్వర్ రావు అన్నారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఎం.వి.టి.సి. లో 48 రోజుల శిక్షణ పూర్తయిన 10 మంది డిపెండెంట్లకు బుధవారం జి.ఎం. కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పోస్టింగ్ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఇంచార్జి జిఎం కొలిపాక నాగేశ్వర్ రావు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహిస్తూ మీకు ఈ ఉద్యోగం చేయడానికి అవకాశం కల్పించిన మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. చెడు అలవాట్లకు బానిసై విధులకు గైర్హాజరు కావద్దని, సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి మున్ముందు మంచి పదోన్నతులు సాధించి కుటుంబంతో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం బి.సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఎంవిటిసి మేనేజర్ మల్లన్న, జూనియర్ అసిస్టెంట్ క్రాంతి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## 12 సంవత్సరాల విద్యార్థులకు ఉచిత బస్ పాస్ లు

**-డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మంథని ఆర్టీసీ డిపో మేనేజర్ వి.శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా 12 సంవత్సరాల లోపు విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ 12 సంవత్సరాల లోపు మగ పిల్లలకు కేవలం కేవలం రూ. 50లకే 20 కిలోమీటర్ల దూరం వరకు ఈ బస్ పాస్ ఈ విద్యా సంవత్సరం పూర్తి అయ్యే వరకు పనిచేస్తుంది అన్నారు.ఇట్టి అవకాశం ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బుర్రి శ్యామ్, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాలలోని 29 మంది విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ ఏంజెల్ , వీబీఓ చంద్ర మౌళి పాల్గొన్నారు.